క్లుప్తంగా

ఉద్యమం పేరుతో దోచుకున్నారు



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చి పదేళ్లపాటు అడ్డగోలుగా దోచుకున్న బీఆర్‌ఎస్‌కు తెలంగాణతో బంధం తెగిపోయిందని కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే. మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం సిరిసిల్లలోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్లలో బీఆర్‌ఎస్ భవనం కబ్జా చేసిన భూమిలో నిర్మించారని, చిత్తశుద్ధి ఉంటే ఆ భూమిని తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు చీకటి దొంగలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని తమ ప్రజా పాలనలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏసీబీ కేసు విచారిస్తున్న అధికారులను పట్టుకొని లొట్టపీసు కేసు అని బద్నాం చేస్తున్నారని కేటీఆర్ ముందు యాస, భాష నేర్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, చంద్రకళ, చందన, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని సంబరంగా జరుపుకోవాలి



వేములవాడ: సంక్రాంతి వేడుకలను సంబరంగా జరుపుకోవాలని వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవొద్దన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా విద్యా సంస్థలకు వరుస సెలవుల నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులు, పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చెరువులు, కుంటలు, జలాశయాలు నిండుకుండలుగా ఉండటంతో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పండగ పూట వేరే గ్రామాలు, పట్టణాలకు వెళ్లేవారు ఇళ్లకు తాళాలు వేయాలని, సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

చైనా మాంజా అమ్మితే చర్యలు



ముస్తాబాద్: చైనా మాంజా అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేశ్ తెలిపారు. మండలకేంద్రంలోని పలు దుకాణాల్లో చైనా మాంజా విక్రయాలపై ఆదివారం తనిఖీ చేపట్టారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలు చర్యలు తప్పవన్నారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి



తంగళ్లపల్లి: మండెపల్లి డబుల్ బెడ్ రూం, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ కోసం తమ భూములు ఇచ్చిన భూనిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. మండెపల్లికి చెందిన 120 మంది దళిత కులాలకు చెందిన రైతులు సర్వేనంబర్ 377లో 350 ఎకరాల భూమిని సాగుచేసుకునేవారన్నారు. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వారి నుంచి భూమిని లాక్కొని డ్రైవింగ్ స్కూల్, కేసీఆర్ నగర్ నిర్మించిందన్నారు. ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి సాయం అందలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వారిని ఆదుకోవాలన్నారు. వారిని భూనిర్వాసితులుగా గుర్తించి ఒక్కో ఎకరానికి రూ.40 లక్షలు నష్ట పరిహారం, ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలన్నారు. ఇక్కడ సీపీఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు, తదితరులున్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి



విద్యార్థులకు నగదు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యసాధనకు కృషిచేయాలని జ్ఞానదీప్ పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. రాచర్లబొప్పాపూర్ జ్ఞానదీప్ పాఠశాలలో పదో తరగతిలో 10 జీపీఏలు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.20వేలను కాంగ్రెస్ నాయకుడు కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. శ్రీనివాస్‌రెడ్డికి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, కొండాపురం బాల్‌రెడ్డి, గౌస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్: బీఆర్‌ఎస్ భవన్‌లో వివేకానంద చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తదితరులు



ఇల్లంతకుంటలో..



ముస్తాబాద్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



తంగళ్లపల్లి: ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



ఎల్లారెడ్డిపేట : గొల్లపల్లిలో ..

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

సిరిసిల్లటౌన్/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ ఇల్లంతకుంట/తంగళ్లపల్లి/చందుర్తి/ బోయినపల్లి/గంభీరావుపేట: స్వామి వివేకానందుడని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ.. వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘనంగా గోదా రంగనాథుల కల్యాణం



వేములవాడ రూరల్ : విప్ ఆది శ్రీనివాస్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు



చందుర్తి: బండపెల్లిలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్లలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని గోదారంగనాథుల స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లహరి, ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు, వైస్ చైర్మన్ రాఘవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు చెరుకు శంకర్, పాలకుర్తి పర్శరాములు, నాయకులు వెంకటేశ్, ఎల్లగౌడ్, ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చందుర్తి: బండపెల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా రంగనాయకుల స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు కొదంగుల్ల శ్రీకాంతాచారి ఆధ్వర్యంలో స్వామి కల్యాణం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ, కరీంనగర్ పట్టణాలకు చెందిన భక్తులు భారీగా తరలి వచ్చారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో గోదారంగనాయకుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, గంట వెంకటేశ్‌గౌడ్, మేగి నర్సయ్య పర్యవేక్షించారు. ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ ఏడాదిలోగా ఆలయ నిర్మాణం పనులు పూర్తి చేయిస్తామన్నారు. గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరాబేగం, నాయకులు సంగీతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. శ్రీగాధ సంతోష్ దంపతులు అన్నప్రసాదం, రమ దంపతులు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్ ఆఫీస్‌పై దాడి అప్రజాస్వామికం



సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ గూండాలు దాడికి పాల్పడడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ పేర్కొన్నారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంపై కొందరు కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మట్టె శ్రీనివాస్, ముగ్దాం అనిల్‌గౌడ్, కోడం వెంకటేశ్, శ్రీకాంత్, అరవింద్, అజయ్‌గౌడ్, చంద్రంయాదవ్, కమలాకర్, నవీన్, సాయి, రోహిత్, సూరజ్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : భువనగిరి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడిచేయడం సరికాదని జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడ పట్టణ అధ్యక్షుడు కూనబోయిన రఘు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

వేములవాడ: వేములవాడలో బీజేపీ నాయకులు ఆదివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. పార్టీ నూతనంగా నియమితులైన పట్టణశాఖ అధ్యక్షుడు డాక్టర్ రాపెల్లి శ్రీధర్, రూరల్ అధ్యక్షుడు పరమేశ్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు, మద్దతుదారులు మెయిన్ రోడ్డులో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంటి మహేశ్, పరమేశ్, సగ్గు రాహుల్, బూర మనీష్, తడుక రాజు, నేరెళ్ల సాయి, జవ్వాజి శేఖర్, బిళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

రోగులకు పండ్లు పంపిణీ

వేములవాడఅర్బన్: వివేకానంద జయంతిని పురస్కరించుకొని వేమువాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సిద్దం వేణు, కొత్త అనిల్, సత్యనారయణ, మాడిశెట్టి కృపాల్, మహేశ్, శ్రీనివాస్, పవన్, తదితరులున్నారు.

ఆరు గ్యారంటీలు అమలుచేయాలి

కోనరావుపేట: అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేయక అబద్ధపు ప్రచారాలు చేస్తుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆరోపించారు. మండలంలోని మల్కపేట రిజర్వాయర్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మల్కపేట రిజర్వాయర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మల్కపేటలోని రిజర్వాయర్‌ను రెండు టీఎంసీలతో నీరు నింపుతామని ప్రకటించిన ప్రభుత్వ విప్ ఒక టీఎంసీ మాత్రమే నింపారని, మరో టీఎంసీని కూడా నింపాలని డిమాండ్ చేశారు. రైతుల్ని కూడా నిందా ముంచుతూ అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు ప్రకటించిన విధంగా రైతు భరోసా నిధులు మంజూరు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచులు మంతెన సంతోశ్, కెన్ద గంగాధర్, గోపు పర్శరాములు, నాయకులు శ్రీనివాస్, మహేందర్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మల్కపేటలో మాట్లాడుతున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

● గోదా రంగనాథుల స్వామి కల్యాణం

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన వేణుగోపాలస్వామి వారి ఆలయంలో సోమవారం సాయంత్రం 5.50 నుంచి రాత్రి 8 గంటల వరకు గోదారంగనాయక స్వామి వారి కల్యాణోత్స వం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

● బీటీరోడ్డు వేయాలని వినతి

రుద్రంగి: మండల కేంద్రం నుంచి కుక్కల గండి తండా వరకు బీటీరోడ్డు, ఒర్రెలపై అవసరమున్న చోట కల్వర్టులు నిర్మించాలని కుక్కల గండి తండాకు చెందిన గిరిజనులు, రుద్రంగి గ్రామ రైతులు, గౌడ కులస్తులు ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎర్రం గంగనర్సయ్య మాట్లాడుతూ కుక్కల గండి తండాకు వెళ్లేదారిలో ఉన్న ఒర్రెలతో వర్షాకాలం రాకపోకలు నిలిచిపోయి తండావాసులు, రైతులు, నాగారం చెరువుకు వెళ్లే గంగపుత్రులు, గౌడ కులస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ గిరిజనులు, రైతులు, గంగపుత్రులు, గౌడ కులస్తులు ఉన్నారు.

● సోషల్ మీడియాలో వాయిస్ పోస్టుచేసిన వ్యక్తిపై ఫిర్యాదు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటనను అడ్డుకుంటానని సోషల్‌మీడియాలో వాయిస్ పోస్టు చేసిన వ్యక్తిపై కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో గోదారంగనాథుల కల్యాణానికి ప్రభుత్వ విప్ హాజరయ్యారు. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న రాజకీయ సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఓ బీఆర్‌ఎస్ నాయకుడు ప్రభుత్వ విప్ పర్యటనకు వ్యతిరేకంగా వాయిస్‌రికార్డు చేసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఇది వైరల్‌గా మారింది.

● తెగిన విద్యుత్ తీగలు.. నిలిచిన కరెంట్ సరఫరా

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో రెండుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద కోతులు వైర్లపై నుంచి దుక్కడంతో వైర్లు రెండు చోట్ల తెగిపడ్డాయి. ఆ సమయంలో ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో సుమారు 3గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యాపారులు, ప్రజలు, పండుగపూట ఇంటికి వచ్చిన బంధువులు ఇబ్బందులకు గురయ్యారు. మూడు గంటల పాటు శ్రమించి సెస్ సిబ్బంది విద్యుత్ తీగలను మరమ్మత్తు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

● బీజేపీ మండల అధ్యక్షుడిగా పరశురామ్

బోయినపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎడపల్లి పరశురామ్ ఎన్నికైనట్లు కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన పరశురామ్‌ను కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డితో పాటు పలువురు అభినందించారు. గుడి రవీందర్‌రెడ్డి, నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా సంకెపల్లి గ్రామానికి చెందిన బుర్ర శేఖర్‌గౌడ్‌ను నియమించారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వీర్నపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా మాలోత్ లక్పతి నాయక్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ మండల కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సేవాలాల్ స్వచ్ఛంద సేవాసమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల గిరిజన నాయకులు, బీజేపీ నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

● కంటివైద్యంపై అవగాహన సదస్సు

సిరిసిల్లటౌన్: ఆర్ఎంపీ, పీఎంపీ కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుడికాల రవికుమార్ అధ్యక్షతన సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ వైద్యులకు కంటివైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సిరిసిల్లలోని ఆర్ఎంపీ, పీఎంపీ భవనంలో జరిగిన కార్యక్రమంలో కంటి సంబంధిత వ్యాధులు గురించి అవగాహన, ప్రథమ చికిత్స పద్ధతులపై ప్రముఖ ఆప్తాల్మజిస్ట్ డాక్టర్ విష్ణువర్ధన్ వివరించారు. మిట్టపల్లి రాయమల్లు, భోగ వెంకటేశ్వర్లు, మాసం భాస్కర్, అల్వాల ఈశ్వర్, తిప్పవరం ప్రభాకర్, మంచికట్ల సుదర్శన్, వెంకటేష్, సిరిసిల్ల దేవదాసు, జడల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● పరామర్శ

సిరిసిల్లటౌన్: నక్కదాడిలో గాయపడిన వారిని సిరిసిల్ల జిల్లాసుపత్రిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ముస్తాబాద్ మండలం మద్దికుంటకు చెందిన రాధ, సత్తయ్య, కిషన్‌ను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ముస్తాబాద్: కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. గన్నెవారిపల్లె గ్రామశాఖ అధ్యక్షుడు గాదం మల్లేశ్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. రూ. 50వేల నగదును అందించారు. అనంతరం గాదం మల్లేశ్ స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, గజ్జెల రాజు, శ్రీనివాస్, అంజనేయులు, రాజు, నరేశ్, ప్రశాంత్, బొప్ప నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

● క్రీడలతో మానసికోల్లాసం

వేములవాడరూరల్ : క్రీడలతో మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని మాజీ ఎంపీపీ వెంకటేశ్ గౌడ్ అన్నారు. మండలంలోని వట్టెంల గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ రూరల్ మండల అధ్యక్షుడు నేదూరి రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్, నాయకులు విష్ణు, రాకేశ్, టోర్నీ నిర్వాహకులు రంగు వినోద్, తదితరులు ఉన్నారు.

● క్రికెట్ పోటీలు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు మాజీ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనుకయ్య, కత్తి కనుకయ్య, మెడికల్ రాజిరెడ్డి, తదితరులున్నారు.



కోనరావుపేట : మండలంలోని రామన్నపేట ప్రధాన కూడలిలో ఉన్న చేతిపంపు గత కొంతకాలంగా నిరుపయోగంగా మారింది. దీంతో నీటికోసం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే చేతిపంపు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ఆరిఫ్ పాషా, ఎంపీవో సెల్‌నెంబర్ : 9989249855

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



దర్గాలో పూజలు నిర్వహిస్తున్న ముస్లింలు



దర్గా వద్ద భక్తుల సందడి

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్‌లోని మీరాశేఖాద్రి దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంతో పాటు చుట్టుపక్క మండలాల నుంచి హిందువులు, ముస్లింలు దర్గాకు వచ్చి పూజలు చేశారు. అనంతరం నిర్వహకులు అన్నదానం నిర్వహించారు.



ముస్తఫానగర్‌లోని మీరాశేఖాద్రి దర్గా

అలరించిన ముగ్గుల పోటీలు



సిరిసిల్ల టౌన్: ముగ్గులు వేస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట: రాచర్ల బొప్పాపూర్‌లో..

సిరిసిల్లటౌన్: పట్టణంలోని పలువార్డుల్లో ముగ్గుల పోటీలు అలరించాయి. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. 39, 32, వార్డులతో పాటు శ్రీనగర్ కాలనీల్లో ముగ్గుల పోటీలు జరగగా బహుమతులు ప్రదానం చేశారు. 39వ వార్డులో ఎస్సార్ ఇంటర్నెట్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో వందమంది మహిళలు పాల్గొని 358 ముగ్గులు వేశారు. అన్నివార్డులో స్థానిక యూత్ అసోసియేషన్లు, పార్టీలు, కాలనీ సంఘాల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పట్టణంలోని 32వ వార్డులో ఓ యాభై ఐదేళ్ల మహిళ నల్ల సుహాసిని పోటీల్లో పాల్గొంది. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇంకా ఎప్పుడిస్తావ్ రేవంత్‌రెడ్డి అంటూ ముగ్గుతో ప్రశ్నించడం అందరినీ ఆలోచింపజేసింది.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లోని పాలకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 120 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. మొదటి బహుమతి మానువాడ తేజశ్రీ, ద్వితీయ పిట్ల రక్షిత, తృతీయ కూర శ్రావణి, ప్రోత్సాహక బహుమతి ఎర్ర హారిణి అందుకున్నారు. పాలకేంద్రం అధ్యక్షుడు కొండాపురం సత్యంరెడ్డి, డైరెక్టర్లు అరికాల రామచంద్రం, ల్యాగల సతీశ్‌రెడ్డి, ఏలూరి శ్రీనివాస్, బొమ్మనవేణి సుదర్శన్, ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, మానుక కిషన్, మారుపాక నారాయణ, ముత్యాల రమేశ్‌రెడ్డి, మొద్దు సతీశ్‌రెడ్డి, కార్యదర్శి చింతల దేవయ్య, సూపర్‌వైజర్లు నాగరాజు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అలయన్స్ క్లబ్ కార్యవర్గ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు గ్రామాల మహిళలు పోటీపడగా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి మొగిల్ల బాబు, పీఆర్వో బండారి నర్సయ్య, డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు



ఇల్లంతకుంట: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



రుద్రంగి : సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లంతకుంట/రుద్రంగి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2001–2002లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక వైశ్య భవన్‌లో జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు సైదాపూర్ మండల విద్యాధికారి కే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఎండీ మజీద్, ఎం. మంజుల, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీహెచ్ ఆనందరెడ్డి, రామయ్య, మహేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

వానరానికి అంత్యక్రియలు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో నెహ్రూనగర్‌లో ఆదివారం ఓ వానరం చనిపోగా స్థానికులు అంత్యక్రియలు నిర్వహించారు. ఓ వానరం కరెంటు స్తంభంపై విద్యుత్‌షాక్‌కు గురైంది. అక్కడికక్కడే కుప్పకూలగా స్థానికులు గమనించి అంత్యక్రియలు నిర్వహించారు. ఏడోవార్డు ప్రజలు పాల్గొన్నారు.